ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.03.06.2026 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశీయ విమానయాన సంస్థలను ఆదుకునేందుకు కేంద్ర క్యాబినెట్ 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను ఆమోదించింది.
2. భారతదేశం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సోలార్ మార్కెట్‌గా అవతరించిందని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు.
3. కర్ణాటక 25వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.కె.శివకుమార్ ఈరోజు పదవీ స్వీకార ప్రమాణం చేశారు.
4. ఢిల్లీ, మాళవియా నగర్‌లో ని ఒక హోటల్‌లో ఈ ఉదయం సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.

**REV CABINET – DECISIONS**

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా విమాన ఇంధన ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో , దేశీయ విమానయాన సంస్థలను ఆదుకునేందుకు కేంద్ర క్యాబినెట్ 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ మద్దతును ఆమోదించింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్... ఈ నిధులు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు అందుతాయని , ఇది విమానయాన రంగంపై ఆధారపడిన 77 లక్షల మంది ఉద్యోగులను రక్షిస్తుందని పేర్కొన్నారు. పశ్చిమాసియా సంక్షోభం వల్ల లీటర్ ATF ధర మార్చిలో 60.5 రూపాయలు ఉంటే, మే నాటికి 142 రూపాయలకు పెరిగిందని చెప్పారు.

**Byte - Ashwini Vaishnaw**

ఢిల్లీ-NCR పరిధిలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలుగా పాత ట్రక్కులు , బస్సుల స్థానంలో కొత్త వాహనాలను తీసుకువచ్చేందుకు 9 వేల 585 కోట్ల రూపాయలతో కూడిన ప్రత్యేక పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ రెండేళ్ల పథకం ద్వారా దాదాపు రెండు లక్షల పాత ట్రక్కులు , 16 వేల బస్సుల స్థానంలో BS-6 లేదా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెడతారు.

**Byte - Ashwini Vaishnaw**

రవాణా సౌకర్యాల మెరుగుదలలో భాగంగా , ఒడిశాలో రామేశ్వర్ నుండి పారాదీప్ వరకు 163 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంత రహదారి నిర్మాణానికి 8 వేల 300 కోట్లను , బీహార్‌లోని ఖగరియా-పూర్ణియా జాతీయ రహదారిని 3 వేల 936 కోట్లతో నాలుగు వరుసల మార్గంగా విస్తరించేందుకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది.

NSD

**YADAV - IND SOLAR MILESTONE**

భారతదేశం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సోలార్ మార్కెట్‌గా అవతరించిందని కేంద్ర పర్యావరణ అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. వార్షిక సౌరశక్తి సామర్థ్య పెంపుదల పరంగా, 2025 నాటికి భారత్.. అమెరికాను వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించిందని ఆయన ఈరోజు సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు. ఈ అసాధారణ విజయం దేశంలో స్వచ్ఛ ఇంధన రంగం సాధిస్తున్న వేగవంతమైన వృద్ధికి నిదర్శనమని చెప్పారు. సమర్థవంతమైన , విశ్వసనీయమైన, సుస్థిరమైన సౌరశక్తి మౌలిక సదుపాయాల కల్పనకు ఈ వృద్ధి ఎంతగానో దోహదపడుతుందని భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు.

NSD

## EC-MEDIA CONFERENCE

ఎన్నికల ప్రక్రియలు, ప్రచారాలలో మీడియా అనుసరిస్తున్న అంతర్జాతీయ ఉత్తమ విధానాలు , ఆవిష్కరణలపై కేంద్ర ఎన్నికల సంఘం న్యూఢిల్లీలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించింది. ఈ సదస్సులో తప్పుడు సమాచారం , ఏఐ-ఆధారిత డీప్ ఫేక్స్, పారదర్శకత లేని డిజిటల్ రాజకీయ ప్రకటనలు , ప్లాట్‌ఫారమ్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై చర్చలు

జరుగుతున్నాయి. సదస్సులో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ... వంద కోట్ల మంది ఓటర్లతో నిరంతర అనుసంధానం కోసం బూత్ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు రికార్డు స్థాయిలో పాల్గొనడం , ఎన్నికల ప్రక్రియపై వారికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు.

NSD

**REV.KARNATAKA CM-SWORN IN**

కర్ణాటక 25వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.కె.శివకుమార్ ఈరోజు పదవీ స్వీకార ప్రమాణం చేశారు. లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపముఖ్యమంత్రిగా డాక్టర్ జి. పరమేశ్వర్, మరో 12 మంది శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గేలతో పాటు తెలంగాణ , కేరళ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు. కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డి.కె.శివకుమార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం ద్వారా అభినందనలు తెలుపుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కలిసి పని చేస్తుందని పేర్కొన్నారు.

NSD

**MIZORAM MURUGAN VISIT**

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఈరోజు మిజోరాంలోని కోలాసిబ్ జిల్లాలో పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను , అభివృద్ధి ప్రాజెక్టులను సందర్శించారు. సైదాన్‌లోని ప్రాంతీయ క్రీడా శిక్షణా కేంద్రం , పీఎం శ్రీ మోడల్ ప్రైమరీ స్కూల్ , చిల్డ్రన్స్ హోమ్, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన ఆయన... అక్కడ అందుతున్న సేవలను సమీక్షిస్తూ విద్యార్థులు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు.

NSD

**PM-DENMARK PM**

డెన్మార్క్ ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి బాధ్యతలు స్వీకరించిన మెట్టె ఫ్రెడరిక్సన్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. పరస్పర విశ్వాసం , భాగస్వామ్య విలువలు, సుస్థిర భవిష్యత్తు పట్ల ఉన్న ఉమ్మడి నిబద్ధత ఆధారంగా భారత్ డెన్మార్క్ ల మధ్య శాశ్వత భాగస్వామ్యం కొనసాగుతోందని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమం లో పేర్కొన్నారు. భారత్-డెన్మార్క్ గ్రీన్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్‌ను మరింత బలోపేతం చేయడానికి , ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రధాని ఫ్రెడరిక్సన్‌తో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ప్రధానమంత్రి మోదీ చెప్పారు.

NSD

**NEW DELHI FIRE - MALVIYA NAGAR**

ఢిల్లీ, మాళవియా నగర్‌లోని ఒక హోటల్‌లో ఈ ఉదయం సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎనిమిది అగ్నిమాపక శకటాల సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చినట్లు సౌత్ ఢిల్లీ డీసీపీ అనంత్ మి త్తల్ తెలిపారు. పోలీస్ , ఫైర్ సర్వీసెస్ సిబ్బంది సమన్వయంతో 40 మంది ని ప్రాణాలతో రక్షించి , చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు.

ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ , కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ... ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి మృతుల కుటుంబాలకు 2 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా స్పందిస్తూ... సమాచారం అందిన వెంటనే విపత్తు నిర్వహణ , అంబులెన్స్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయని, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా వైద్య సహాయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

NSD

**EVE BADMINTON**

ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత యువ ఆటగాడు ఆయుష్ శెట్టి అద్భుత విజయంతో రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో చైనాకు చెందిన వెంగ్ హాంగ్ యాంగ్‌పై 8-21, 22-20, 21-15 తేడాతో ఆయుష్ విజయం సాధించా రు. మిక్స్ డ్ డబుల్స్ లో రోహన్ కపూర్ , రుత్విక గాధే జోడీ 21-14, 21-14తో చైనీస్ తైపీ జంటపై వరుస గేముల్లో విజయం సాధించింది.

అయితే, పురుషుల డబుల్స్ లో సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి , చిరాగ్ శెట్టి జోడీకి నిరాశ ఎదురైంది. కాగా, మహిళల సింగిల్స్ లో భారత్‌కు చెందిన ఉన్నతి హుడా ఈరోజు సాయంత్రం జపాన్ మాజీ ప్రపంచ ఛాంపియన్ నోజోమి ఒకుహరాతో తలపడుతుంది.

NSD

**IMD DAY - WEATHER**

దేశ ఈశాన్య ప్రాంతాలు, ఒడిశా, కొంకణ్, గోవా, పశ్చిమ బెంగాల్ లోని కొన్ని భాగాలలో ఈరోజు ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, జమ్మూ కాశ్మీర్ , గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు అండమాన్ నికోబార్ దీవులు , ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ , కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ వంటి ప్రాంతాల్లో రేపటి వరకు అక్కడక్కడా బలమైన గాలులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

NSD

**SANJIO EP-I 03.06.2026**

**REV CABINET - DECISIONS**

Union Cabinet has approved one-time budgetary support of ten thousand crore rupees for Oil Marketing Companies to provide ATF price stabilisation support to Indian Airlines for their domestic and international operations. The support will be provided to companies to facilitate stable ATF pricing for airlines during the ongoing period of exceptional fuel price volatility arising from the West Asia crisis.

Briefing media in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said this is a self sustaining revolving fund, which

will help to stabilise ATF prices for scheduled Indian carriers. He said, the decision will protect 77 lakh jobs dependent on the aviation ecosystem.

(**Byte - Ashwini Vaishnaw)**

A Monitoring Committee comprising representatives of the Ministry of Civil Aviation, Petroleum and Natural Gas and Department of Expenditure will oversee implementation, claim verification, reconciliation and settlement. ATF price stabilisation support will be in force for a period of thirty-six months. International ATF prices have increased 2.5 times from 60.5 rupees per liter in March to 142 rupees per liter in May this year due to the crisis in West Asia.

Union Cabinet has also approved Scheme for support to National Capital Region Planning Board (NCRPB) for replacement of old trucks and buses in Delhi-NCR area. The scheme, with a total financial outlay of nine thousand 585 crore rupees seeks to incentivize owners of trucks and buses registered in the Delhi-NCR region that comply with BS-4 or earlier emission norms to replace them with BS-6 or electric vehicles. It will be implemented in collaboration with the participating States and Union Territories of Delhi, Haryana, Rajasthan, and Uttar Pradesh. Mr Vaishnaw said, the landmark two-year scheme aims at reducing air pollution in the Delhi-NCR region and promoting cleaner mobility. He said, around two lakh truck and 16 thousand buses will be replaced under this scheme.

(**Byte - Ashwini Vaishnaw)**

The Cabinet Committee on Economic Affairs has also approved the construction of new coastal Highway from Rameshwar to Paradeep in Odisha, spanning a total length of over 163 kilometer. The project section of new coastal Highway will pass through Khurda, Puri, Kendrapada and Jagatsinghpur Districts of Odisha. The Minister said that the total cost of the project will be over eight thousand 300 crore rupees. After completion of this projects, travel time is expected to reduce by about two hour and 30 minutes between Rameshawar and Paradeep.

(**Byte - Ashwini Vaishnaw)**

The Cabinet Committee on Economic Affairs, has also approved upgradation of the Khagaria-Purnea Section of NH-31 and NH-231 to the four -Lane in Bihar at a cost of over three thousand 936 crore rupees. The project will provide seamless connectivity to key economic, social, and logistics nodes across Bihar.

**<><>ANUPAM/PHONE/DIPENDRA/1627**